సంపుటి : 01
సంచిక : 307

# ఎలగందల్ టైమ్స్


ప్రతి అక్షరం ప్రజల కోసం..


www.elagandaltimes.com

తెలుగు దినపత్రిక | కరీంనగర్ | బుధవారం 28 ఫిబ్రవరి 2024 | పేజీలు 7

## రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం

- కమాన్ వద్ద కాంగ్రెస్ సంబరాలు... 5లో





- బండి వ్యాఖ్యలపై భగ్గుమన్న కాంగ్రెస్
- నిరసనగా సంజయ్ యాత్రపై దాడికి యత్నం
- రాములపల్లిలో ఉద్రిక్తత
- రంగంలోకి దిగిన పోలీసులు

2లో

కరీంనగర్ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. బీజేపీ ఎంపీ బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లోక్ సభ పరిధిలో మలివిడత ప్రజాహిత యాత్ర రెండో రోజే వివాదానికి దారి తీసింది. కాంగ్రెస్, బీజేపీ పక్షాలు ఎవరికి వారు చేపట్టిన పోటాపోటీ కార్యక్రమాలు యాత్రలో ఉద్రిక్తతలను పెంచాయి. సోమవారం యాత్రలో భాగంగా చిగురుమామిడిలో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు తనను అవమానపరిచేవిగా ఉన్నాయంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో కాంగ్రెస్, బీజేపీ శ్రేణుల మధ్య యుద్ధ వాతావరణమే అలుముకున్నది. యాత్రను అడ్డుకునేందుకు కాంగ్రెస్ శ్రేణులు ఉదయమే రంగంలోకి దిగగా.. ప్రతిఘటించేందుకు బీజేపీ శ్రేణులు కూడా భారీగా తరలిరావడంతో చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో ఉద్రిక్తత నెలకొన్నది. పోలీసులు ఇరువర్గాలను కట్టడి చేసేందుకు నానాతంటాలు పడ్డారు.



## బీజేపీ VS కాంగ్రెస్



## ఓడిపోతే నేను రాజకీయ సన్యాసం తీసుకుంటా..

2లో

- దమ్ముంటే నా సవాల్ స్వీకరించు...
- బీజేపీ నేత బండి సంజయ్ సవాల్

### బండి సంజయ్ ప్రజల కోసం..

## ఏనాడు పని చేయలేదు

- ఐదేళ్ల లో కరీంనగర్ అభివృద్ధికి ఐదు రూపాయలు అయిన తెచ్చాడా
- కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్
- వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశానికి హాజరు

6లో





2లో

## సంజయ్.. నాలుక దగ్గర పెట్టుకో..

- తల్లి పేరిట కూడా రాజకీయాలా...
- ప్రజలు తిరగబడతారనే తప్పుడు వ్యాఖ్యలు...
- వీడియో విడుదల చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

- బండి వ్యాఖ్యలపై భగ్గుమన్న కాంగ్రెస్
- నిరసనగా సంజయ్ యాత్రపై దాడికి యత్నం
- రాములపల్లిలో ఉద్రిక్తత
- రంగంలోకి దిగిన పోలీసులు

# బీజేపీ వర్సెస్ కాంగ్రెస్

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

**కరీంనగర్ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. బీజేపీ ఎంపీ బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లోక్ సభ పరిధిలో మలివిడత ప్రజాహిత యాత్ర రెండో రోజే వివాదానికి దారి తీసింది. కాంగ్రెస్, బీజేపీ పక్షాలు ఎవరికి వారు చేపట్టిన పోటాపోటీ కార్యక్రమాలు యాత్రలో ఉద్రిక్తతలను పెంచాయి. సోమవారం యాత్రలో భాగంగా చిగురుమామిడిలో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు తనను అవమానపరిచేవిగా ఉన్నాయంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో కాంగ్రెస్, బీజేపీ శ్రేణుల మధ్య యుద్ధ వాతావరణమే అలుముకున్నది. యాత్రను అడ్డుకునేందుకు కాంగ్రెస్ శ్రేణులు ఉదయమే రంగంలోకి దిగగా.. ప్రతిఘటించేందుకు బీజేపీ శ్రేణులు కూడా భారీగా తరలిరావడంతో చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో ఉద్రిక్తత నెలకొన్నది. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి ఇరువర్గాలను కట్టడి చేసే ప్రయత్నం చేసేందుకు నానాతంటాలు పడ్డారు.**

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రజాహిత యాత్ర రెండో రోజున ఉద్రిక్తతల మధ్య సాగింది. యాత్ర ముందుకు సాగనీయకుండా చూసే క్రమంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున బొమ్మనపల్లి గ్రామం వద్దకు చేరుకున్నారు. బండి సంజయ్ కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పలు ఫ్లెక్సీలు చింపివేశారు. దీనికి ధీటుగా బీజేపీ శ్రేణులు కూడా స్పందించడంతో ఘర్షణ వాతావరణం ఏర్పడింది. రాళ్ళు రువ్వుకున్నారు. అరుపులు, తోపులాటల నేపథ్యంలో పలువురు కార్యకర్తలు గాయపడ్డారు కూడా. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి ఆందోళనకారులపై లాఠీచార్జికి పూనుకోవల్సి వచ్చింది. యాత్రలో పాల్గొనేందుకు బయలుదేరిన బీజేపీ నేత బొమ్మ శ్రీరాం చక్రవర్తి సహా పలువురు నేతలను పోలీసులు కట్టడి చేశారు. కేవలం బీజేపీ నేతలను మాత్రమే బొమ్మనపల్లికి రాకుండా అడ్డుకుంటున్నారని సమాచారం అందుకున్న ఎంపీ బండి సంజయ్ కుమార్ పోలీసు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితిని చక్కదిద్దకపోతే తానే కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కు రావల్సి ఉంటుందంటూ హెచ్చరించారు. చివరకు పోలీసు యంత్రాంగం ఇరువర్గాలను కట్టడి చేసిన తర్వాత యాత్ర సాఫీగా ముందుకు సాగింది. దారి పొడవునా కూడా భారీ బందోబస్తును ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. కరీంనగర్, సిద్దిపేట జిల్లాల మీదుగా సాగిన ఈ యాత్ర కారణంగా రెండు జిల్లాల పోలీసు ఉన్నతాధికారులు అప్రమత్తంగా వ్యవహరించారు.



అయోధ్యలో శ్రీరాముడి జన్మస్థలం గురించి సోమవారం రాత్రి బండి సంజయ్ ప్రసంగిస్తూ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. రాత్రే మంత్రి పొన్నం ప్రభాకర్ సంజయ్ తీరును ఎండగట్టారు. సోమవారం రాత్రే హుస్నాబాద్ కాంగ్రెస్ నేతలు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి సంజయ్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. కరీంనగర్ లో నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నరెడ్డి సహా పలువురు నేతలు పోలీసులకు ఫిర్యాదు చేసి బండి సంజయ్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. పలువురు నేతలు మీడియా సమావేశం ఏర్పాటు చేసి బండి సంజయ్ పై మండిపడ్డారు. ఓట్ల కోసమే బండి సంజయ్ మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ధ్వజమెత్తారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోనూ కాంగ్రెస్ నేతలు బండి సంజయ్ వ్యాఖ్యలపై మండిపడ్డారు. తక్షణమే సంజయ్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.




## ఓడిపోతే నేను రాజకీయ సన్యాసం తీసుకుంటా..

**- దమ్ముంటే నా సవాల్ స్వీకరించు...**
**- బీజేపీ నేత బండి సంజయ్ సవాల్**

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

కరీంనగర్ లో ఓడిపోతే నేను రాజకీయ సన్యాసం తీసుకుంటా... రాజకీయాల నుండి శాశ్వతంగా తప్పుకుంటా. ..కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోతే.. మంత్రి పదవికి రాజీనామా చేసి శాశ్వతంగా రాజకీయాల నుండి తప్పుకునేందుకు సిద్ధమా? దమ్ముంటే మంత్రి పొన్నం ప్రభాకర్ తన సవాల్ ను స్వీకరించాలంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ సవాల్ విసిరారు. ప్రజాహిత యాత్రను కాంగ్రెస్ శ్రేణులు అడ్డుకోవడం.. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపణలు గుప్పించిన నేపథ్యంలో బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. ఎంపీగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి ఏం చేశానో ప్రజలకు వివరిస్తూ ఎన్నికల్లోకి వెళుతున్నానని.... కేంద్రం ఎన్ని నిధులిచ్చిందో, మోదీ ఏం చేశారో చెబుతున్నానని... రాముడు అయోధ్యలో పుట్టారనడానికి ఆధారాలేమిటని కించపర్చే వారిని ప్రశ్నిస్తూ జనంలోకి వెళుతున్నానని సంజయ్ గుర్తు చేశారు.



కాంగ్రెస్ నేతలకు దమ్ముంటే.. ఇదే విధానాలతో, మీ మీ నినాదాలతో ఎన్నికల్లోకి వెళ్ళాలని సూచించారు. అలాకాకుండా రాముడిని కించపరిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

**మనోడే కదా అని ఊరుకుంటే...**

పొన్నం ప్రభాకర్ కొత్తగా మంత్రి అయ్యారని ఊరుకుంటున్నామని..మనోడే కదా అని భరిస్తున్నానని బండి సంజయ్ స్పష్టం చేశారు. అయితే తమ సహనాన్ని చేతగానితనంగా భావిస్తే ఊరుకుంటామా అని ప్రశ్నించారు. రాముడిని, దేవుడిని కించపరిస్తే భరించాలా అని నిలదీశారు. అందుకే మంత్రికి సవాల్ విసురుతున్నానని పేర్కొన్నారు. మీరు మీ అమ్మకే పుట్టారనడానికి ఆధారాలేంది? అట్లాగే నేను కూడా మా అమ్మకే పుట్టాననడానికి ఆధారాలేంది? అక్కడున్న నర్స్, డాక్టర్లు చెబితేనే కదా తెలిసేది...? నేను నిన్న కూడా అదే చెప్పిన.. అందులో తప్పేముంది? బరాబర్ మళ్లీ అంటా... అయినా మీరు మా రాముడిని కించపరిస్తే మేం ఎందుకు భరించాలి? అంటూ పొన్నంను నిలదీశారు.



## సంజయ్.. నాలుక దగ్గర పెట్టుకో..

**-తల్లి పేరిట కూడా రాజకీయాలా...**
**-ప్రజలు తిరగబడతారనే తప్పుడు వ్యాఖ్యలు...**
**-వీడియో విడుదల చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్**

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ నాలుక దగ్గర పెట్టుకొని మాట్లాడాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. తన తల్లి గురించి యాత్రలో ప్రస్తావించడాన్ని ఆయన తప్పుపట్టారు. రాజకీయ డ్రామాలు చేస్తూ యాత్ర చేస్తున్నారన్నారు. సోమవారం ప్రజాహిత యాత్రలో భాగంగా బండి సంజయ్ చిగురుమామిడి వద్ద చేసిన వ్యాఖ్యలపై పొన్నం తీవ్రంగా స్పందించారు. తన తల్లి గురించి ప్రస్తావించి మాట్లాడటాన్ని ఆయన తప్పుపట్టారు. సంజయ్ వైఖరి పట్ల మండిపడ్డ ఆయన ఒక వీడియో ద్వారా ప్రకటన విడుదల చేశారు. ఐదేళ్ళ సంవత్సరాల పదవి కాలంలో బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రజలకు ఏం చేసారని ప్రశ్నించానని గుర్తు చేశారు. శ్రీరాముని పేరు మీద ఓట్లు అడగడం కాదు.. నియోజకవర్గ ప్రజలకు ఏం చేశారో చెప్పాలని తాను డిమాండ్ చేస్తే తాను అనని మాటలను రాముడి పుట్టుక గురించి ...అక్షింతల గురించి మాట్లాడి.. నా తల్లి జన్మకు సంబంధించిన మాటలు బండి మాట్లాడారని పొన్నం ధ్వజమెత్తారు. ఇది ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. రాజకీయంగా అడిగిన ప్రశ్న అభివృద్ధికి సంబంధిస్తే బండి సంజయ్ తన తల్లి జన్మకు సంబంధించిన మాట్లాడిన తీరును సమాజం గమనించాలని కోరారు. భార్య కి మంగళ సూత్రం కడ తారని.. అటువంటి మంగళ సూత్రం అమ్మి ఎన్నికల్లో గెలిచిన వ్యక్తి బండి సంజయ్ అని గుర్తు చేశారు. తనకు శ్రీ రాముడు అంటే ఎంతో గౌరవమని స్పష్టం చేశారు. బండి సంజయ్ వ్యవహార శైలిపై భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కేంద్ర నాయకత్వం కూడా ఆలోచన చేసుకోవాలని పొన్నం సూచించారు. తల్లి మాట రాజకీయంగా సమాధికి కారణం కాబోతున్నదని బండి సంజయ్ ని హెచ్చరించారు. నాలుక ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడు బండి సంజయ్ అంటూ పొన్నం వీడియో ద్వారా ఘాటుగా హెచ్చరించారు.

ఆర్థిక అక్షరాస్యతపై

## అవగాహన పెంపొందించుకోవాలి




- **డీఆర్ఓ పీ పవన్ కుమార్**
- **ఉత్సాహంగా సాగిన 2కే రన్**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంపొందించుకొని, ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని డీఆర్వో పీ పవన్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పమేల సత్పతి ఆదేశాల మేరకు ఆర్థిక అక్షరాస్యతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు 2కే రన్ నిర్వహించారు. కలెక్టరేట్ వద్ద 2 కే రన్ ను డీఆర్ఓ ప్రారంభించారు. 2 కే రన్ గీత భవన్ చౌరస్తా, బస్టాండ్ మీదుగా కలెక్టరేట్ వరకు సాగింది. వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, ఆయా బ్యాంకుల అధికారులు, సిబ్బంది, కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఆర్ఓ పవన్ కుమార్ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యతపై గ్రామాల్లో విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. లీడ్ బ్యాంకు మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు ఈ నెల 26 నుంచి మార్చి ఒకటి వరకు జరుగుతాయని పేర్కొన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో 250 మంది విద్యార్థులు, యువకులకు పలు అంశాలపై పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేస్తామని చెప్పారు. అందరూ ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన పెంచుకొని అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్లకు స్పందించవద్దని, వ్యక్తిగత, బ్యాంకు ఖాతా వివరాలను చెప్పవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో యూబీఐ డీజీఎం అపర్ణ, కేడీసీసీబీ సీఈవో సత్యనారాయణ రావు, ఎస్బీఐ చీఫ్ మేనేజర్ రామచంద్రుడు, డీఈవో జనార్దన్ రావు, కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, డిప్యూటీ కమిషనర్ స్వరూపా రాణి, స్పోర్ట్స్ అధికారి శ్రీకాంత్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి పద్మావతి, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షల నేపథ్యంలో

## రవాణా శాఖమంత్రి కీలక ఆదేశాలు



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** తెలంగాణలో రేపటినుండి ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతోన్న నేపథ్యంలో తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ఆదేశాలు ఇచ్చారు. పరీక్షా కేంద్రాలకు వెళ్ళే విద్యార్థులకు ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా ఆర్టీసి బస్సు సౌకర్యాలు కల్పించాలి అని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షలకు వెళ్ళే విద్యార్థులు బస్సు అపమన్న చోట ఆపాలని, సెంటర్ల వద్ద బస్సు ఎక్కే సమయంలో కూడా జాగ్రత్తగా ఉండాలని ఆర్టీసి అధికారులకు సూచించారు.

అలాగే పరీక్షలు రాసే విద్యార్థులు బాగా రాయాలని.. రేపటి భవిష్యత్ పునాది ఇంటర్మీడియట్ కాబట్టి ఇక్కడ మంచి ఫలితాలు చూపిస్తే మరింత ఉన్నత శిఖరాలకు ఎదగే అవకాశం ఉంటుందని నిర్దేశం చేశారు. అంతేగాక, ఇన్ని రోజులు కష్టపడి చదివిన విద్యార్థులు పరీక్షల్లో అప్లై చేయడమే ప్రధానమైందని, విద్యార్థులు చాలా జాగ్రత్తగా పరీక్షలు రాయాలి అని, పరీక్షలు రాసే ఇంటర్మీడియట్ విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు.

# అప్రమత్తంగా విధులు నిర్వహించాలి

- **పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి**
- **జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సెక్టర్ ఆఫీసర్స్ అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. మంగళవారం కలెక్టర్ ఆడిటోరియంలో ఎన్నికల విధులు నిర్వర్తించే సెక్టార్ ఆఫీసర్స్ కు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడారు. ప్రశాంత వాతావరణంలో కిందిస్థాయి సిబ్బందితో కలిసి చక్కగా పని చేయాలని పేర్కొన్నారు. సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే అధికారుల దృష్టికి, తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. సొంత నిర్ణయాలు తీసుకోవద్దని తెలిపారు. ఎలాంటి తప్పులు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎన్నికల నియమావళి ప్రకారం పనిచేయాలని, ఎవరు కూడా నిర్లక్ష్యంగా ఉండవద్దని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని, వృద్ధుల కోసం పోలింగ్ కేంద్రానికి ఒక వీల్ చైర్ ను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ చెప్పారు. అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అందరు సహకరించారని, అలాగే పార్లమెంట్ ఎన్నికల్లో సైతం పని చేయాలని సూచించారు. పోలింగ్ సామగ్రిని చెక్ చేసుకుని తీసుకెళ్లాలని పేర్కొన్నారు. పోలింగ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై సెక్టార్ ఆఫీసర్స్ కు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ శిక్షణలో కరీంనగర్, మానకొండూరు, హుజురాబాద్, చొప్పదండి నియోజకవర్గాలకు చెందిన సెక్టార్ ఆఫీసర్లు పాల్గొన్నారు. ఎన్నికల విధుల నిర్వాహణపై మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీధర్, ఎన్నికల మెటీరియల్ నోడల్ ఆఫీసర్ మాధవి, డిస్టిక్ లెవెల్ మాస్టర్ ట్రైనర్ కనకయ్య, ఎంఈఓ మధుసూదనా చారి, ట్రైనర్లు తిరుపతిరెడ్డి, రజనీష్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, పరశురాములు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

- **జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్**
- **చిగురుమామిడిలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం**



**చిగురుమామిడి, ఎలగందల్ టైమ్స్:** ఎంపీ బండి సంజయ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలపై బహిరంగ క్షమాపణ చెప్పాలని జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ డిమాండ్ చేశారు. బండి సంజయ్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణులతో కలిసి చిగురుమామిడి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాష్ట్ర రవాణా, బిసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడని వాక్యాలను ఆపాదించి నీచమైన వ్యాఖ్యలు చేయడం హేయమైన చర్య అని ఆయన దుయ్యబట్టారు. మంగళవారం చిగురుమామిడి మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్‌పై, తల్లిపై చేసిన వ్యాఖ్యలు హర్షించదగేవి కావని అన్నారు. బండి సంజయ్‌కు అభివృద్ధి పట్ల ఆలోచన లేదని, గత 5 సంవత్సరాలలో ఏనాడు కనీసం ఒక్కసారి జడ్పీ సమావేశానికి హాజరు కాలేదన్నారు. పార్లమెంట్ ఎన్నికలొస్తున్నాయని అధికార దాహంతో



మతాన్ని అడ్డుపెట్టుకుంటున్నారన్నారు. గల్లీ నుండి ఢిల్లీకి పోయిన గాని తన స్థాయి మారలేదన్నారు. విధాన పరమైన, పరిపాలన పట్ల సరైన అవగాహన పెంచుకోవాలని హితవు పలికారు. పొన్నం ప్రభాకర్ విలువలతో కూడిన వ్యక్తిత్వమని, హిందూ ఆచార సాంప్రదాయాలను గౌరవిస్తారని అన్నారు. బండి సంజయ్‌కి సనాతన ధర్మం పట్ల అవగాహన లేదని, కన్న తల్లిని గౌరవించలేని కుసంస్కార వంతులన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో వ్యక్తిగత విమర్శలు చేస్తే తెలంగాణ సమాజం సహించబోదని, తెలంగాణ పల్లెలల్లో తిరగనీయబోమని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, డిసిసి అధికారప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, మండల ప్రధానకార్యదర్శి పూల లచ్చిరెడ్డి, చిగురుమామిడి రామంచ గ్రామ శాఖల అధ్యక్షులు వంగ కనకయ్య, వంటకాల సంపత్ రెడ్డి, నాయకులు కవ్వంపల్లి సంజీవ్, పోటు మల్లారెడ్డి, బెజ్జంకి అంజయ్య, పెసరి శ్రీనివాస్, చెల్పూరి విష్ణుమాచారి, పోలు శ్రీనివాస్, బోయిని వంశీకృష్ణ, పన్యాల జగన్ రెడ్డి, దొడ్ల రమణా రెడ్డి, కొత్తపల్లి సత్యనారాయణ, అనువోజు బాలకృష్ణ చారి, దోమ తిరుపతి రెడ్డి, గుజ్జుల రాజు తదితరులు పాల్గొన్నారు.



### రాష్ట్ర స్థాయి కుంగ్‌ఫూ పోటీల్లో

## కోరా జాన్సన్ విద్యార్థులకు పతకాలు



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ఈ నెల 25న ఆదివారం కరీంనగర్ జిల్లాలో బ్రూస్ మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో రెవెన్యూ గార్డెన్స్లో రాష్ట్రస్థాయి కుంగ్‌ఫూ కరాటే పోటీలు నిర్వహించారు. ఇందులో సగరంలోని. కోరా జాన్సన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎమ్. మనస్విని. పి. అనన్య పాల్గొన్నారు. ఇందులో మనస్విని కా%శీ%స్య పతకం అనన్య సిల్వర్ పతకం సాధించారు. దీనికి గాను పాటశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, హరిక్రిష్ణ, సంతోష్ రెడ్డి గార్లు పుష్పగుచ్చం ఇచ్చి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియచేశారు.

### ఇంటర్ పరీక్షల సందర్భంగా

## అన్ని స్టాప్‌లలో ఆర్టీసీ బస్సులు ఆపాలి

- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** తెలంగాణ రాష్ట్రంలో రేపటి నుండి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సులను అన్ని స్టాప్‌లలో ఆపే విధంగా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని, గత రెండు నెలల నుంచి తెలంగాణలో ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం వలన ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగిన సందర్భంగా గ్రామీణ, పట్టణ, ఇతర బస్ స్టాప్‌లలో బస్‌లను ఆపకపోవడం మూలంగా విద్యార్థులు కొంతమేర ఆలస్యమైన కళాశాలలకు చేరుకున్న పరిస్థితి ఉన్నదని అన్నారు. వార్షిక పరీక్షలకు విద్యార్థులు నిమిషం ఆలస్యమైన పరీక్షకు అనుమతించమని అధికారులు అంటుండటంతో బస్సులను విద్యార్థుల కోసం అన్ని బస్‌స్టాప్‌లలో కేవలం పరీక్షల సందర్భంగా ఎక్కడ విద్యార్థులు ఆపిన ఎక్కించుకునే విధంగా ఆర్టీసీ,ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

### ఎమ్మెల్యే 'కవ్వంపల్లి'ని మర్యాదపూర్వకంగా

## కలిసిన ట్రాన్స్ పోర్ట్ ఉప కమిషనర్



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ఇటీవల జిల్లా రవాణాశాఖ ఉప కమిషనర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన పురుషోత్తం మంగళవారం మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయన వెంట మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు రవికుమార్, చక్రవర్తి ఉన్నారు.

## బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్‌పై ఎంపీ బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం యూత్ కాంగ్రెస్ కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షుడు మొహమ్మద్ షాహనవాజ్ అధ్వర్యంలో బొమ్మకల్ ఫ్లై ఓవర్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చౌరస్తాలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమానికి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు అబ్దుల్ రెహ్మాన్, కరీంనగర్ సిటీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మోహసీన్, మండల మైనారిటీ ప్రెసిడెంట్ షహభాజ్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కో అర్డినేటర్ రాజ్ యాదవ్, సందీప్, మహమ్మద్ పాషా, ఇమ్రాన్, ఖలీమ్, జాకీ, అస్లం తదితరుల పాల్గొన్నారు.

## రాముడి పేరు లేకుండా బిజెపి ఎన్నికల్లో పోటీ చేస్తుందా..?


- పార్లమెంటు ఎన్నికల్లో బండి సంజయ్ డిపాజిట్ గల్లంతే..
- పొన్నంకు చరిత్ర ఉంది.. మరి బండి చరిత్ర ఏంటో చెప్పాలి..
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గజ్జెల కాంతం




**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న బండి సంజయ్‌కి డిపాజిట్ గల్లంతవటం ఖాయమని, కాంగ్రెస్ నాయకుడు గజ్జల కాంతం జోష్యం చెప్పారు. మంగళవారం నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ రాష్ట్ర రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

పొన్నం తల్లిని రాజకీయాల్లోకి లాగటం బండి సంజయ్ తన ఓటమిని ముందుగానే అంగీకరించినట్లుగా స్పష్టమవుతుందని ఎద్దేవా చేశారు. విద్యార్థి సంఘం నాయకునిగా, యువజన కాంగ్రెస్ ప్రతినిధిగా, పార్లమెంటు సభ్యునిగా, స్వరాష్ట్రం కోసం అలుపెరగకుండా సొంత పార్టీ పైనే ధిక్కార స్వరం వినిపించిన నాయకునిగా పొన్నం ప్రభాకర్‌కు చరిత్ర ఉందని, మరి బండి సంజయ్‌కి ఎలాంటి చరిత్ర ఉందో చెప్పాలని డిమాండ్ చేశారు. కేవలం రాముని పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఓట్ల కోసం దొంగ మొక్కులు మొక్కడమే సంజయ్ చరిత్ర అని అన్నారు. ఇక్కడ టిఆర్ఎస్, అక్కడ బిజెపి పార్టీలు కలిసి ఇటు రాష్ట్రాన్ని అటు దేశాన్ని సర్వ నాశనం చేశాయని ధ్వజమెత్తారు. ఈ రెండు పార్టీల నాయకులు లక్షల కోట్లు అక్రమంగా సంపాదించి, ప్రజల నెత్తి మీద అప్పుల కుంపటిని పెట్టారని మండిపడ్డారు. పైకి విమర్శలు, లోన ఆలింగనాలు అన్నట్లుగా రెండు పార్టీల వ్యవహారం కొనసాగుతోందని విమర్శించారు. ఇందుకు నిదర్శనమే లిక్కర్ స్కామ్‌లో వేలకోట్ల అవినీతికి పాల్పడ్డ కెసిఆర్ కూతురు అరెస్టు చేయడం లేదన్నారు. తెలంగాణలో పదేళ్ల పరిపాలనలో 3 లక్షల కోట్లకు లెక్కలు చూపని కేసీఆర్ మీద చర్య తీసుకోకపోవడం వెనక ఆంతర్యం ఏంటని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలపై కేంద్రానికి చిన్న చూపే ఉందని, విభజన హామీలు ఇప్పటికీ అమలు చేయకపోవడమే అందుకు నిదర్శనమని అన్నారు. రాష్ట్రాలకు, నియోజకవర్గాలకు వచ్చే నిధులను తాను తెచ్చినట్లుగా చెప్పుకునే బండి సంజయ్, వ్యక్తిగతంగా నియోజకవర్గ అభివృద్ధికి ఎంత తెచ్చాడో చెప్పాలని డిమాండ్ చేశారు. మొదటిసారి అధికారంలోకి వచ్చే ముందు బీసీ జనాభా గణిస్తామని చెప్పి ఇప్పటివరకు కూడా జన గణన చేయని ప్రభుత్వంపై ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన బిజెపి నాయకులు ఇప్పటివరకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణలోని 14 సీట్లు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని, దేశంలో పునర్వైభవం సాధించబోతోందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మీసాల సాయిలు, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

సుమ హాస్పిటల్
సివిల్ హాస్పిటల్ ప్రక్కన, కరీంనగర్



- చదువు మీద ఆసక్తి తగ్గడం
- తల్లిదండ్రులపై మర్లపడడం
- అతిగా కోపం రావడం
- ప్రవర్తనలో మార్పు రావడం
- PUBG & Phone Addiction

"Behavioural problems" కావచ్చు

సంప్రదించండి

Dr. L. వర్షి
MBBS, MD (PSY)(OSM)
IMH-ఎర్రగడ్డ
నరాల, సెక్స్, ఆల్కహాల్ & మానసిక వైద్య నిపుణులు
+91 9912424343

## సిఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

**- కరీంనగర్ కమాన్ వద్ద కాంగ్రెస్ సంబరాలు**



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మరో రెండు పథకాలను మంగళవారం అమలుపరచడంపై నగర కాంగ్రెస్ కమిటీ హర్షం వ్యక్తం చేసింది. నగరంలోని కమాన్ చౌరస్తా వద్ద నాయకురాలు మల్లికార్జున శైలజ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసిన అనంతరం స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహాలక్ష్మి పథకం కింద ఆరు గ్యారెంటీల స్కీమ్‌లో భాగంగా మరో 2 గ్యారంటీలను రేవంత్ రెడ్డి అమలు పరిచారన్నారు. 500 రూపాయలకే సిలిండర్ , 200 యూనిట్ల మేరకు కరెంట్ బిల్లును పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఉచితంగా కల్పించడం జరుగుతుందన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం పని చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు బత్తిని చంద్రయ్య, జంగపల్లికుమార్, ప్రభాకర్ సుజాత, పద్మ, లావణ్య, లలిత, రజిత, సరోజన, మంజుల, లక్ష్మితదితర మహిళలు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మ దహనం



**గంగాధర, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ ప్రజాహిత యాత్రను కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ ప్రజాహిత యాత్రను హుస్నాబాద్‌లో కొనసాగిస్తున్న తరుణంలో గుర్తు తెలియని వ్యక్తులు వారిపై రాళ్ల దాడికి పాల్పడటాన్ని చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్ తీవ్రంగా ఖండించారు. బండి సంజయ్ కుమార్ పై దాడికి నిరసనగా గంగాధర మండలం మదుర నగర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్, మండల అధ్యక్షులు కొల అశోక్, ఉపాధ్యక్షులు మల్లేశం, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుర్శేడు సొసైటీ చైర్మన్‌గా తోట తిరుపతి

**- ఎన్నిక ఏకగ్రీవం**



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** దుర్శేడు గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ చైర్మన్‌గా తోట తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత చైర్మన్ బల్మూరి ఆనందరావు గుండెపోటుతో మరణించిన విషయం తెలిసిందే. దీంతో ఆ స్థానంలో మరొకరిని చైర్మన్‌గా ఎన్నుకునేందుకు మంగళవారం ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా తోట తిరుపతిని చైర్మన్‌గా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోనె నరసయ్య, కరీంనగర్ మండల పార్టీ అధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి, దుర్శేడు, గోపాల్‌పూర్ గ్రామ మాజీ ఉప సర్పంచు సంపత్ రావు, ఆరే శ్రీకాంత్, ఉరడి మల్లారెడ్డి, సంఘం డైరెక్టర్లు, ఎలక్షన్ ఆఫీసర్ గీతారాణి, కోరుకంటి వేణు మాధవరావు, సీవో నేతి వేణుమాధవ్, వేల్పుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్.. నీవు నమ్మిన హిందుత్వం ఇదేనా..?

- **అమ్మను అవమానించడమేనా..**
- **బహిరంగంగా పొన్నం ప్రభాకంకు క్షమాపణ చెప్పాలి**
- **కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు కిమ్ పహాద్**



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** బండి సంజయ్ నీవు నమ్మిన హిందుత్వం అంటే అమ్మను అవమానించడమేనా..? ఓట్ల కోసం సీట్ల కోసం అయితే ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని, బహిరంగంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కు క్షమాపణ చెప్పాలనీ లేనిపక్షంలో నీ నీతిమాలిన రాజకీయాలను ప్రజలలోకి తీసుకెళ్తాం.. తగిన బుద్ధి చెప్తామని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు కిమ్ పహద్ హెచ్చరించారు. సోమవారం కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ చిగురుమామిడి మండలంలో జరిగిన ప్రజాహిత యాత్రలో రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. ఒక రాజకీయ నాయకులు హిందుత్వాన్ని నమ్ముకొని హిందువుల ఓట్లతో గెలిచి, హిందుత్వానికి మచ్చ తెచ్చిన మూర్ఖుడు బండి సంజయ్, చేతనైతే ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలని ఇలాంటి పిచ్చెక్కిన మాటలను మాట్లాడి ఓట్లు దండుకోవాలనుకోవడం సరైనది కాదన్నారు. ఇప్పటికీ నిన్ను హిందువులు నమ్మరని తలకెక్కిన నోటు దురుసు మాటలు అందుకు నిదర్శనం అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఒకసారి బుద్ధి చెప్పారు. అయినా నీలో మార్పు రాలేదు పార్లమెంటు ఎన్నికల్లో మరోసారి బుద్ధి చెప్పి నిన్ను ఎర్రగడ్డకు పంపించడం ఖాయమని అన్నారు. ఇప్పటికైనా మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బహిరంగంగా క్షమాపణ చెప్పి హిందూ సమాజానికి క్షమాపణ చెప్పి తేనె నీకు రాజకీయ భవిష్యత్తు ఉంటుంది లేని పక్షంలో ప్రజలు రాళ్లతో కొట్టడం ఖాయమని అది చిగురుమామిడి కేంద్రంగానే ప్రారంభమవుతుందని ఆయన హెచ్చరించారు.

## ప్రతిమ మల్టీప్లెక్స్ లీజు రద్దుపరిచి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి



- **ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యుగంధర్**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ స్థలాన్ని లీజు పేరిట గతంలో కొందరు నాయకులు అప్పటి ప్రభుత్వంపై ఒత్తిడి చేసి 99 సంవత్సరాలు అక్రమంగా లీజు తెచ్చుకున్నారని దీనిని వెంటనే రద్దు చేసి భవనాలను స్వాధీనం చేసుకోవాలని బ్రాహ్మణపల్లి యుగంధర్ మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యుగందర్ మాట్లాడుతూ కరీంనగర్ నగరంలో ఆర్టీసీకి సంబంధించిన కోట్ల రూపాయల భూమిని అప్పనంగా ప్రతిమ మల్టీప్లెక్స్ యజమాన్యం లీజు తీసుకున్నదని, దీనిపై పూర్తిగా ప్రభుత్వం విచారణ జరిపి లీజు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆక్రమ లీజుపై దృష్టి పెట్టాలని స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ ఇదే శాఖకు చెందిన వారు కాబట్టి దీనిపై సమీక్ష జరిపి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్టీసీ స్థలంను కాపాడడం కోసం ఏఐవైఎఫ్ ఉద్యమం చేస్తుందని యుగంధర్ పేర్కొన్నారు.




ఎలగందల్ టైమ్స్
www.ElagandalTimes.com
బుధవారం 28 ఫిబ్రవరి 2024
కరీంనగర్ | పెద్దపల్లి | రాజన్న సిరిసిల్ల | జగిత్యాల


# కొనసాగుతున్న బండి సంజయ్ ప్రజాహిత యాత్ర




**హుస్నాబాద్, ఎలగందల్ టైమ్స్:** హుస్నాబాద్ నియోజక వర్గంలో ఎంపీ బండి సంజయ్ మంగళవారం ప్రజాహిత యాత్రలో భాగంగా వివిధ గ్రామాల్లో పర్యటిస్తూ ప్రసంగించారు. ఆయన ప్రసంగంలోని ముఖ్యాంశాలు.. హుస్నాబాద్ నియోజక వర్గ అభివృద్ధికి రూ.697 కోట్లు మోదీ ప్రభుత్వం వెచ్చించిందని తెలిపి హుస్నాబాద్ మండలానికి కేంద్రం ఇచ్చిన నిధుల వివరాలను ఆయన వెల్లడించారు. ఎల్కతుర్తి నుండి సిద్దిపేట వరకు రోడ్డు పనులతోపాటు హుస్నాబాద్ లో రోడ్ల కోసం దాదాపు రూ.660 కోట్లు ఖర్చు చేసిందని, మొక్కల పెంపకానికే రూ.191 కోట్లకు పైగా నిధులిచ్చినం అని, ఆ నిధులన్నీ ఎటుపోయినయో లెక్క తేల్చాలన్నారు. ప్రజల పక్షాన పోరాడితే నాపై వందకుపైగా కేసులు పెట్టి జైలుకు పంపారు. ప్రజల పక్షాన కాంగ్రెస్ నేతలు చేసిన పోరాటాలేమిటి? ఎన్ని సార్లు జైలుకు వెళ్లారో చెప్పాలన్నారు. పొన్నం ప్రభాకర్ ఏనాడైనా మీకోసం కొట్లాడారా? గౌరవెల్లి బాధితుల పక్షాన కొట్లాడింది నేను... గౌరవెల్లి బాధితులకు అండగా నిలిచి భరోసా ఇచ్చింది నేను.. బండి సంజయ్ ను ఆడిపోసుకోవడమే కేటీఆర్, పొన్నం ప్రభాకర్ పని అని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేసే దమ్ముందా? లేదా? 6 గ్యారంటీలపై ఇందిరమ్మ బొమ్మ పెట్టుకున్నారు... వాటిని అమలు చేయాలంటే ఇందిరమ్మ మాదిరిగా ఎమర్జెన్సీ పాలన తీసుకురావాలనుకుంటున్నారా? నేను హామీల అమలుపై ప్రశ్నిస్తే... దాడులు చేయించడం వెనుక ఉద్దేశమేమిటి? రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, రైతు బంధు రూ.15 వేలు, మహిళలకు నెలనెలా రూ.2500లు, ఆసరా పెన్షన్ ను రూ. 4 వేలు ఎందుకు ఇవ్వడం లేదు? అని ప్రశ్నించారు.




# ఎల్ఆర్ఎస్ రెగ్యులరైజ్ పాత జీవో ప్రకారం అమలు చేయాలి

- **ఎల్ఆర్ఎస్‌పై జీవో తీసుకొస్తే అప్పుడు రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు రాద్ధాంతం..**
- **గత ప్రభుత్వం 31 ఆగస్టు 2020లో తీసుకొచ్చిన జీవోను ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు అమలు చేస్తోంది**
- **కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్**




**రాజన్న సిరిసిల్ల, ఎలగందల్ టైమ్స్:** కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పేది ఒకటి... ఇప్పుడు చేసేది ఇంకొకటని.. అధికారంలోకి రాక ముందు రేవంత్ రెడ్డి,ఉత్తమ్ కుమార్ రెడ్డి లు గత ప్రభుత్వం %హా=హా% జీవో తీసుకొస్తే రాద్ధాంతం చేశారని...ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మళ్లీ %హా=హా% అంశాన్ని తెరపైకి తెచ్చారని, కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎంగా కేసీఆర్ ఉన్న సందర్భంగా 31 ఆగస్టు 2020న ఎల్ఆర్ఎస్ తీసుకురావడం జరిగిందని, ఆ జీవోను ఇప్పుడు కాంగ్రెస్. ప్రభుత్వం అమలు చేయడానికి సిద్ధం అవుతుందని పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ ద్వారా మున్సిపాలిటీలు, కార్పొరేషన్స్, గ్రామాల్లో లే అవుట్ లేని భూములను రెగ్యులరైజ్ చేసుకోవడానికి 25.44 లక్షల మంది దరఖాస్తులు చేశారు. కొందరు కోర్టుకు వెళ్లి స్టే తీసుకురావడంతో, 25 శాతం మంది దరఖాస్తుదారులు హైకోర్టు సూచనలకు అనుగుణంగా రిస్క్ తీసుకుని రెగ్యులరైజ్ చేసుకున్నారని పేర్కొన్నారు. ఆ సమయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర పదజాలంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పై విమర్శలు చేశారని. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉచితంగా రెగ్యులరైజ్ చేస్తామని మాట్లాడినారు. ఇప్పుడు 8000ల కోట్ల ఆదాయం వస్తోందని.. దానినే కంటిన్యూ చేస్తున్నారని అన్నారు. ఆనాడు సీఎంగా పదేళ్ళలో కేసీఆర్ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఈ ఎల్ఆర్ఎస్ జీవో తెచ్చారని తెలిపారు. పాత జీవో ప్రకారమే భూములను రెగ్యులరైజ్ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మాజీ టెక్స్ టైల్ కార్పొరేషన్ ఛైర్మన్ గూడూరి ప్రవీణ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్, కౌన్సిలర్ రాజిరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్సింహ రావు, రామ్మోహన్, రవి, జక్కుల నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**బండి సంజయ్ పార్టీ కోసం పని చేశాడు...**
**ఐదేళ్లలో ప్రజల కోసం ఏనాడు పని చేయలేదు**

కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ గెలిచి ఐదేళ్లు అవుతున్న కూడా బీజేపీ పార్టీ కోసమే పని చేశాడు తప్ప... ఏనాడైనా బండి సంజయ్ ప్రజల కోసం పని చేశాడా... ఎన్నికలు వస్తేనే బండి సంజయ్ కి ప్రజలు గుర్తుకు వస్తారని.... అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన వ్యక్తి మళ్లీ ఎంపీ ఎన్నికలకు ఎందుకు వస్తున్నాడని.. .బండి సంజయ్ కి ఎంపీ పదవి ఏమన్నా పునరావాస కేంద్రమా అని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. వేములవాడ నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశానికి హాజరయ్యారు.

ఈ సందర్భంగా మాజీ ఎంపీ మాట్లాడుతూ ఐదేళ్ల పదవి కాలంలో బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఐదు రూపాయలు కూడా నిధులు తీసుకురాలేదని పేర్కొన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ఎట్టి పరిస్థితుల్లోనూ తలవంచే ప్రసక్తే లేదని, బలమైన ప్రతిపక్షంగా నిలబడి అధికారపక్షంపై పోరాటం చేయడం జరుగుతుందన్నారు. ఈ యాసంగి వరి పంట ఏప్రిల్, మే మాసాల్లో కోతలకు వస్తుందని.. ఎన్నికల సమయంలో క్వింటాలుకు రూ.500ల బోనస్ ఇస్తామని చెప్పారని, కాంగ్రెస్‌ప్రభుత్వం రైతులకు బోనస్ ఇచ్చి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు తీర్పును సిరసావహిస్తామని, రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ గడ్డపై మళ్ళీ గులాబీ జెండా ఎగరాలని, కార్యకర్తలందరూ సైనికుల్లా పని చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ అరుణ రాఘవరెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి చల్మేడ లక్ష్మీనర్సింహారావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మున్సిపల్ చైర్మన్ మాధవి రాజు, మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమ, రవిందర్ గౌడ్, లోక బాపురెడ్డి, ఏనుగు మనోహర్ రెడ్డి, దేవయ్య, ఎల్లయ్య, రవి, సత్తిరెడ్డి, కమలాకర్, సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, ఎంపీపీలు చంద్రయ్య, రేవతి, లావణ్య, రమేష్, వజ్రవ్వ, మల్లేశం, జడ్పీటీసీలు రవి, భూమయ్య, మీణయ్య, ఆశవని, పీఏసీఎస్ చైర్మన్ లు కిషన్ రావు, కృష్ణదేవ రావ్ ,బండ నర్సయ్య, సెస్ డైరెక్టర్‌లు దేవరాజం, గంగారాం, హరిచరణ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

**ఓ తల్లిపై బండి చేసిన వ్యాఖ్యలు సరికాదు**

రాజకీయాల్లో ఉన్న ప్రతి ఒక్కరు ప్రజాస్వామ్యంగా ఉండాలని.. బండి సంజయ్ వ్యక్తిగత విద్వేషాలను మానుకోవాలని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ పత్రిక విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. రాజకీయాల్లో ప్రత్యర్థులుగా ఉండాలి కానీ.. శత్రువులుగా ఉండొద్దని.. పదవులు వస్తుంటాయి.. పోతుంటాయి.. కానీ మనిషికి వ్యక్తిత్వం ముఖ్యమన్నారు. ఓ తల్లిపై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు సరికాదని పేర్కొన్నారు.

EDITOR,PRINTER,PUBLISHER AND OWNED BY VONTELA KRISHNA, PRINTED AT M/S SAI VEERANJANEYA PRINTERS HNO.8-1-109,KATTARAMPUR,TOWN, MANDAL AND DIST KARIMNAGAR-505001.TELANGANA STATE.
PUBLISHED AT HNO.5-6-416/1,KAPUWADA,MARUTHINAGAR, KARIMNAGAR-505001.TELANGANA STATE. EDITOR: VONTELA KRISHNA.9849731222, EMAIL:KRISHNA.VONTELA@GMAIL.COM